


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
19-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 107

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# రేవంత్ రెడ్డి నిర్వాకం

### రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం

### మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శలు



**మెదక్, ప్రభాత సూర్య :** రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్లు అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్ లు, మ్యాప్ లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండింతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు.

- మిగతా 2వ పేజీలో

2లో



# పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

- పసుపు బియ్యంపై ప్రమాణాలు
- ఒకటి రెండు ఓట్లతో ఓటమి..గెలుపు
- టాస్ విజేతల్లో ఆనందోత్సాహాలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనేక చిత్ర విచిత్రాలు జరిగాయి.

2లో

# మరింత గజగజ!

### మరో మూడు రోజులు సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు

### ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో పగటి పూట పొగమంచు

### తూర్పు, ఈశాన్య దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలులు

### దీంతో చలి పెరిగే అవకాశం: వాతావరణ శాఖ

హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న మూడు రోజులు గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది.



# ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి

### పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

### రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత

మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు.



- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి
- బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

2.4లో

## నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

### దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి

### అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం

### మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం

### కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్

**హైదరాబాద్ ప్రభాత సూర్య :** నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.



## 24న ఎల్‌వీఎం 3-m+6 ప్రయోగం

### అమెరికాకు చెందిన బ్లూబర్డ్ -6 కమ్యూనికేషన్

### ఉపగ్రహాన్ని పంపేందుకు ఏర్పాట్లు

2లో

# చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

### బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు

### పురస్కారాన్ని ప్రకటించిన ఎకనమిక్ టైమ్స్

### అభినందించిన డిప్యూటి సిఎం పవన్ తదితరులు

అమరావతి,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ఏపీ సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్'

## తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట

### 102 ఎకరాల భూమి అటవీశాఖదే అని తేల్చిన సుప్రీం

### స్వాధీనం చేసుకుని నోటిపై చేయాలని సిఎస్‌కు ఆదేశం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

- మిగతా 2వ పేజీలో



## ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

### లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన వైనం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** అవినీతికి పాల్పడ్డ ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. నిర్మల్, ఖమ్మం జిల్లాలో

### రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

## దేశంలో అతిపెద్ద స్కాం అన్న జగన్

### కోటి సంతకాల సేకరణ దస్త్రాలు గవర్నర్‌కు అందచేత

### ఈ పోరాటం ఇంతటితో అగదని స్పష్టీకరణ

### కోర్టులో కేసు వేస్తామని జగన్ హెచ్చరిక



2లో



# ఇక స్వేచ్ఛా వాణిజ్యం

### 98 శాతానికిపైగా భారతీయ ఉత్పత్తులపై సున్నా టారిఫ్‌లు

### ఒమన్ ఖర్జూరం, మార్బుల్స్, పెట్రో కెమికల్స్‌పై సుంకాలు తగ్గించనున్న భారత్

### స్వదేశీ పరిశ్రమలు, రైతుల సంక్షేమం కోసం కొన్ని ఉత్పత్తులపై

# మరింత గజగజ!

రెండ్రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలో, కనిష్ట ఉష్ణోగ్రతలు కాస్త తక్కువగా నమోదు కాగా.. రానున్న మూడు రోజులు మరింత తగ్గుతాయని హెచ్చరించింది. సగటున సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గురువారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత మహబూబ్‌నగర్‌లో 33.1 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 7.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గురువారం పలుచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు కాగా.. శుక్రవారం నుంచి ఆదివారం వరకు 4 డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువగా నమోదు కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రానికి తూర్పు, ఈశాన్య దిక్కుల నుంచి తక్కువ ఎత్తులో గాలులు వీస్తున్నాయి. దీంతో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉంది. ప్రధానంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో మరింత తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నారు. ఆదిలాబాద్, కుమ్రుంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, వరంగల్, హనుమకొండ, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మండలాల వారీగా రాష్ట్ర ప్రణాళిక శాఖ ఉష్ణోగ్రతల గణాంకాలు విడుదల చేసింది. ఈ లెక్కల ప్రకారం రాష్ట్రంలో అత్యంత తక్కువగా కుమ్రుంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 5.7 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 6.4 డిగ్రీల సెల్సియస్, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 6.5 డిగ్రీల సెల్సియస్, ఆదిలాబాద్ జిల్లా భీమాపూర్‌లో 7.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## రేవంత్ రెడ్డి నిర్వాకం

(మొదటి పేజీ తరువాయి)

ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే.. ఈ రోజు వరకు కూడా 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. 'యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ల ఃఖా పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి..' అని వ్యాఖ్యానించారు.

## ఇక స్వేచ్ఛా వాణిజ్యం

(మొదటి పేజీ తరువాయి)

కీలక మలుపు చోటుచేసుకుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై ఇరుదేశాలు గురువారం సంతకాలు చేశాయి. ఫలితంగా 98 శాతానికిపైగా భారతీయ ఉత్పత్తులపై ఒమన్‌లో సుంకాలు సున్నాకు చేరుకోనున్నాయి. ఎలాంటి సుంకాలు లేకుండానే భారతీయ వస్త్రాలు, వ్యవసాయ, తోలు సహా పలు ఉత్పత్తులను ఒమన్‌లో విక్రయించుకోవచ్చు. అదేసమయంలో ఒమన్ నుంచి దిగుమతి అయ్యే ఖర్జూరం, వర్బుల్స్, పెట్రో కెమికల్స్ సహా పలు ఉత్పత్తులపై సుంకాలను భారత్ తగ్గించనుంది. ఈ ఒప్పందం వచ్చే ఏడాది తొలి త్రైమాసికంలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం ఏకంగా 50 శాతం సుంకాలు వసూలు చేస్తున్న నేపథ్యంలో ఒమన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం సానుకూల పరిణామం అని నిపుణులు చెబుతున్నారు. ఒమన్ రాజధాని మస్కట్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో ఎఫ్‌టీఏపై భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఒమన్ వాణిజ్య మంత్రి ఖాయిస్ బిన్ మొహమ్మద్ అల్ యూసుఫ్ సంతకాలు చేశారు. దీన్ని అధికారికంగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(సెపా)గా పిలుస్తున్నారు.

## తెలంగాణ సర్కార్‌కు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.సుదీర్ఘ విచారణ తర్వాత ద్విసభ్య ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. అది పూర్తిగా అటవీ భూమి అని.. దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని తేల్చి చెప్పింది. భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కులు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోట్గి÷ చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం సూచించింది. దీంతో 2 దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదం ఓ కొలిక్కి వచ్చింది.

## ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా భైంసా మండలంలో తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి భీమన్న గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి రూ. 9వేలు ఫోన్ పే చేయించుకున్నందుకు ఆధారాలతో సహ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. భైంసా ఎన్‌బీ నగర్‌లో నివాసముండే ఒకరు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్, ఎఫ్‌టీఏ బిల్లు కోసం సీనియర్ అసిసెంట్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం దాడులు చేసి భీమనన్న పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న ఉషా శుభ కామేశ్వరి రూ. 10 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. ల్యాండ్ మ్యుటేషన్ కోసం అవసరమైన ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్‌కు ఆర్ఐను సంప్రదించారు.



## 24న ఎల్‌వీఎం 3-ఌ+6 ప్రయోగం

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఈనెల 24న ఉదయం 8.54 గంటలకు ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగాన్ని జరిపేందుకు శాస్త్రవేత్తలు సన్నాహాలు చేస్తున్నారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఏటీఎస్ సంస్థ శాస్త్రవేత్తలు రూపొందించిన 6,500 కిలోల బ్లూబర్డ్-6 అనే కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనున్నారు. రెండో అసెంబ్లింగ్ బిల్డింగ్‌లో రాకెట్ అనుసంధానం పనులను పూర్తి చేసి ప్రయోగ వేదిక మీదకు తరలించారు. ముందుగా ఈ నెల 15న, ఆ తరువాత 21న ప్రయోగం జరపాలని భావించగా సాంకేతిక కారణాలతో వాయిదా పడింది. ఎట్టకేలకు ఈ నెల 24న ముహూర్తం కుదరడంతో శాస్త్రవేత్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రయోగాన్ని వీక్షించాలనుకునే వారు గురువారం నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. షార్ కేంద్రం నుంచి ఇది 104వ ప్రయోగం కాగా ఉపగ్రహ ప్రయోగాల్లో వందవది కావడం గమనార్హం.

# పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి

కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ÷ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146 గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమితి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

## చంద్రబాబుకు మరో అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

అవార్డు లభించింది. ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనమిక్ టైమ్స్' ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. 'చంద్రబాబుకు ఈ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణం. రాష్ట్రంతో పాటు మా కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్ఠాత్మకం. సంస్కరణలను చంద్రబాబు ధైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకి ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కరణాత్మక పాలనకు సీఎం స్ఫూర్తిగా నిలుస్తున్నదని లోకేశ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుంది. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలనా విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయి. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నాను. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీ ఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబును వరించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల మంత్రులు, అధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ అవార్డు తనకు లభించడంపట్ల సహచర మంత్రులు, అధికారులు, కలెక్టర్ల సమష్టి కృషి అని సీఎం చంద్రబాబు అన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు

(మొదటి పేజీ తరువాయి)


ఒకే కుటుంబంలో కొందరు పరస్పరం పోటీ పడ్డారు. డబ్బులు ఇచ్చిన ఓటేయలేదని కొందరు ఆక్రోశించారు. పసుపు బియ్యం పట్టుకుని ప్రమాణం చేయించారు. దేవుడి ఫోటోమీద ప్రమాణాలు జరిగాయి. ఏతావాత ఓటింగ్ మాత్రం అద్భుతంగా సాగింది. ఒకటి, రెండు, మూడు ఇలా స్వల్ప ఓట్ల తేడాతో పలువురు అభ్యర్థులు గెలుపొందగా, మరికొందరు ఓటమి పాలయ్యారు. కొందరికి సమాన ఓట్లు రాగా టాస్ వేసి విజేతలను ప్రకటించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రువ్వి గ్రామంలో ఒక్క ఓటుతో నక్క మల్లేశ్‌ను సర్పంచ్ పదవి వరించింది. మొదట ఒక్క ఓటు అధిక్యం రాగా, రీ కౌం టింగ్‌లోనూ మల్లేశ్‌ను గెలుపు వరించింది. భైంసా మండలం లింగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సుష్మారాణి ఒక్క ఓటుతో గెలుపొందారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గుర్రాలగండిరాజపల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి బూస నర్సయ్య ఒక్క ఓటుతో గెలిచారు. నెక్కొండ మండలం అమీన్‌పేటలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి డెక్క చంద్రయ్య తొలుత ఒక్క ఓటుతో గెలువగా, ప్రత్యర్థులు రీ కౌంటింగ్‌కు డిమాండ్ చేశారు. చివరకు కలెక్టర్ జోక్యంతో ఇక్కడ ఫలితాన్ని ప్రకటించినట్టు సమాచారం. కాంగ్రెస్ బలపరిచిన డెక్క ఎల్లయ్యకు 256 ఓట్లు రాగా, బీఆర్ఎస్ బలపరిచిన డెక్క చంద్రయ్యకు 255 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో ఎల్లయ్య గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. నెక్కొండ మండలం సీతారాంపురంలో బీఆర్ఎస్ మద్దతునిచ్చిన అభ్యర్థి కట్కూరి విజయలక్ష్మి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. నెక్కొండ మండలం రెడ్యానాయక్‌తండాలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి అంగోత్ ఉమ రెండు ఓట్ల తేడాతో గెలిచింది. నెక్కొండ మండలం మడిపెల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి అంగోత్ అనూష మూడు ఓట్ల తేడాతో గెలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండ లం భూక్యాతండా సర్పంచ్ స్థానానికి తొలు త ఎనిమిది మంది నామినేషన్ వేశారు. కాంగ్రెస్ బలపరిచిన మదన్‌కు మద్దతు ఇవ్వాలని తండావాసుల నిర్ణయంతో ఆరుగురు విత్ డ్రా చేసుకున్నారు. చివరి రోజు బీఆర్ఎస్ బలపరిచిన రమావత్ శ్రీకాంత్ సైతం విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లగా, మూడు నిమిషాలు ఆలస్యం కావడంతో అధికారులు లోపలికి అనుమతించలేదు. మూడో విడతతో మూడు ఓట్ల అధిక్యంతో శ్రీకాంత్ గెలిచాడు. అదృష్టం వరించిన అభ్యర్థులు నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని బెల్గాం తండా సర్పంచ్‌గా జాదవ్ గోకుల్‌దాస్ టాస్ ద్వారా ఎన్నికయ్యాడు. బెల్గాం తండా జీపీలో అనిల్, జాదవ్ గోకుల్‌కు 192 చొప్పున సమాన ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా అదృష్టం గోకుల్‌ను వరించింది. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని కంఠం గ్రామంలో టాస్ ద్వారా సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అజ్గిరి సాయినాథ్ గెలుపొందారు. ఇబ్రహీంపేట్ జీపీ, బోర్లం క్యాంపు తండాలో ఇద్దరు వార్డు సభ్యులను టాస్ ద్వారా నిర్ణయించారు.

## రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అన్న జగన్

విజయవాడ,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను గురువారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అనంతరం లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చారిత్రక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో?. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం అని అన్నారు. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. డిసెంబరు 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి, వాటిని ప్రజలకు చూపాం. ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, గురువారం గవర్నర్‌కి చూపించాం. ఆ విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను వివరించామని అన్నారు. ఈరోజు మీ అందరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నాను. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్ల స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వమే వీటిని నడపకపోతే పేద, మధ్య తరగతి వారు ప్రైవేటును ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయి. ఇలా అన్నీ ప్రైవేటీకరిస్తూ పోతే, దోపిడికి చెక్ పడదు.

# గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్‌దే

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ డిసెంబర్ 18:** లక్ష్మీదేవిగూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్‌పై ఉంటుందని, ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించే నాయకత్వ లక్షణాలు సర్పంచ్ ఎలికట్టి భరత్‌లో ఉన్నాయని మిర్యాలగూడ శాసనసభ్యులు శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి లక్ష్మీదేవిగూడెం గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసిన నూతన సర్పంచ్ ఎలికట్టి భరత్‌ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గంటా స్వాతి, వార్డు మెంబర్లకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సర్పంచ్ ఎలికట్టి భరత్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు భరత్‌పై ఎంతో నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. సర్పంచ్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా సర్పంచ్ భరత్ ప్రజాసేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంపాదన కోసం కాకుండా, తన కన్నతల్లిలాంటి పుట్టిన ఊరికి రుణం తీర్చుకోవాలనే ఆలోచనతో ముందుకు వచ్చిన వ్యక్తి భరత్ అని ప్రశంసించారు. కాబట్టి గ్రామ ప్రజలందరూ సర్పంచ్‌కు సంపూర్ణ సహకారం అందించి, కలిసి గ్రామాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి.ఎల్.ఆర్ బ్రదర్స్, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీలోనే ఉన్నానని నిరూపించుకోండి...

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణుల సవాల్.....





**చందా నాగర్ ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాజకీయ వైఖరిపై స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, సామ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ భవన్‌లో ఈనెల 21వ తేదీన కేసీఆర్ అధ్యక్షతన జరిగే పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ కండువా కప్పుకొని హాజరుకావాలని కోరారు. ఒకవేళ హాజరు కాకపోతే, ప్రజలు ఆయనను పార్టీలో ఉన్నారని ఎలా నమ్ముతారని వారు ప్రశ్నించారు. ?గజులరామారం సర్వే నంబర్ 307, శంపిగూడ సర్వే నంబర్ 57 లోని భూములను కాపాడుకోవడానికే ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరారని ప్రజలు భావిస్తున్నారని వారు ఆరోపించారు. కుకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ కోరినట్లుగానే, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కూడా తనపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం మరియు విజిలెన్స్ ద్వారా విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని వారు విమర్శించారు. ఒకవేళ ఎమ్మెల్యే గారు బి.ఆర్.ఎస్ పార్టీలో లేనట్లయితే, వెంటనే తన పదవికి రాజీనామా చేసి మళ్ళీ ప్రజల తీర్పు కోరాలని బి.ఆర్.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలు తమ ఓటు ద్వారా ఇచ్చిన అధికారాన్ని గౌరవించాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో శేరిలింగంపల్లి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్, రవి యాదవ్, రోజా, సంగారెడ్డి, వాలా హరీష్,మిద్దల మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్, గోకరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18( ప్రభాత సూర్య ):** తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఆశీర్వదించినందుకు సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలను ప్రజలకు అందేలా చూస్తానని ఈ సందర్భంగా అన్నారు. కనీసం మౌలిక సదుపాయాలను, గ్రామ అభివృద్ధికై సరియగు కార్యచరణను రూపుదిద్దుకోవడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రథమ పౌరుడిగా నిలబెట్టిన ప్రజలకు వెన్నంటే నడిచిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, స్నేహితులకు, స్నేహితులకు, బంధుమిత్రులకు పేరుపేరునా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో.. చెప్పే దమ్ము ఉందా..?

**స్పీకర్ తీర్పుపై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవిందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం.....**



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వంపై శేరిలింగంపల్లి యువ నేత, భారాస సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగంను పట్టుకొని తిరుగుతారని, రాజ్యాంగ స్ఫూర్తి అని చెబుతారని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం ద్వంద నీతికి పరాకాష్ట అన్నారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ లపై స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక నేతలతో కలిసి సమావేశం అయ్యారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై పోరాడుతామన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారని రాష్ట్రంలోని ఏ ఒక్కరిని అడిగినా చెబుతారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవం కాదా..? అని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని ప్రశ్నించారు. దమ్ముంటే ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు చెప్పాలని సవాల్ చేశారు. భారాసలో ఉన్నట్లుగా చెప్పుకునే ధైర్యం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఉందా..? అని మండిపడ్డారు. ప్రజలు పిచ్చోళ్లు కాదని, అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు. శేరిలింగంపల్లిలో అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరింది నిజామా..? కాదా..? చెప్పాలన్నారు. పార్టీలు మారే ఊసరవెళ్లుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవీందర్ యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజా పోరాటాలు చేస్తామని, రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి మాజి ప్రధానకార్యదర్శి గంగారాం సంగరెడ్డి నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ బి సి నాయకులు ముద్దంగుల మల్లేష్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యామలవలస, వసంత్ నాయుడు, నవీన్ రెడ్డి,పవన్ యాదవ్, కోటేష్, జస్వంత్, వరుణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప సన్నిధానం వద్ద అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమానికి హాజరైన నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. అయ్యప్ప స్వామి సన్నిధానం గురు స్వాములు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిలువేరు జంగయ్య, బాలగోని బాలరాజు,దూసరి వెంకటేష్. అయ్యప్ప స్వాములు,దూసరి శ్రీశైలం, కాట్రపల్లి వెంకటేష్, 1వ వార్డు నెంబర్ బల్గురి శివ, 2వ వార్డ్ మెంబర్ పందుల యాదగిరి,11వ వార్డ్ మెంబర్ చింతల శైలజ,రాచకొండ రమేష్, పూన్నం యాదగిరి, గనిగంటి రాజు, చిలువేరు శీను,పనకతుక యాదయ్య, చింతల రాములు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, ఉప్పల సురేష్, కొప్పు రామకృష్ణ, పెద్దగోని గిరి, గ్రామ ప్రజలు,అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే 3027 భారీ మెజార్టీతో ''విజయమ్మ'' విజయం..

## నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రభంజనం



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18( ప్రభాత సూర్య ):** రాష్ట్రంలో జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వేదికగా కాంగ్రెస్ పార్టీ సంచలన విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఏకంగా 3027 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది సరికొత్త రికార్డు సృష్టించారు. హోరాహోరీ పోరులో తిరుగులేని ఆధిపత్యం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. వార్డు సభ్యులుగా, సర్పంచులుగా గెలుపొందేందుకు పార్టీల అభ్యర్థులు తీవ్రంగా శ్రమించారు. అయితే, నారాయణపురం మండల కేంద్రంలో మాత్రం సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బిజెపి మద్దతుతో బరిలోకి దిగిన బిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి భారీ విజయాన్ని అందుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నికల్లో అధికార బలంతో విజయాన్ని కోల్పోయామని భావించిన కాంగ్రెస్ అభ్యర్థి భర్తకు, నేడు అదే స్థానంలో ఆయన సతీమణికి ప్రజలు పట్టం కట్టడం విశేషం. నాటి అన్యాయానికి ప్రజలే తమ ఓటు ద్వారా తగిన తీర్పునిచ్చారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఊహించని ఈ భారీ మెజార్టీని చూసి రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోతున్నారు. అభివృద్ధిపైనే ప్రజల ఆశలు ఎన్నికల ఫలితాల అనంతరం గెలిచిన అభ్యర్థులు సంబరాల్లో మునిగిపోయారు. గెలుపోటములు సహజమని, అయితే ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధిపైనే దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం, కొత్త సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనార్టీ సోదరులు

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్ అలీ ఖాన్,రహీం షరీఫ్, యూసఫ్ ఖాన్,అమాన్, అల్తాఫ్ నజీమ్ ,మదార్ షరీఫ్,ఫిరోజ్,ముస్తఫా,ఇమ్రాన్,అజీమ్, అర్షద్, ఇక్రం,సమీర్, సాదక్ ఖురేషి. యాసిన్ తదితరులు పాల్గొన్నారు





## సంస్థాన్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని సన్మానించిన కింగ్ స్టార్ యూత్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా కింగ్ స్టార్ యూత్ సభ్యులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యులు పట్నం బాలకృష్ణ, పాలకూర స్వామి, అధ్యక్షులు చిలువేరు మహేష్, కమిటీ సభ్యులు పట్నం ధనంత్,కడారి సురేష్, పాలకూర నాగరాజు, కడారి యశ్వంత్ యాదవ్, కడారి నరేష్, నీల రాకేష్, కడారి గణేష్, నీళ్ల మహేష్, గంటిల రాజు,గంటిల శరత్, ఎడ్ల శ్రవణ్, కడారి మధు, కడారి రాకేష్, పాలకూర జై సూర్య తదితరులు పాల్గొన్నారు.

## జనగాం గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రఘు

**శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్.**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18( ప్రభాత సూర్య ):** స్థానిక ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురం మండలం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా డీఎస్పీ పార్టీ మద్దతుతో బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే రవి (రఘు) గౌడ్ పత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి బెల్లంకొండ నర్సింహ పై 95 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడంతో లోడే రఘు నీ మర్యాద పూర్వకంగా కలిసి పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కైసర్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రజా నాయకుడిగా ఉంటూ ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలు పార్టీలకి అతీతంగా ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య,భువనగిరి ఫేరోజ్ భాయ్,మహ్మద్ ఆదిల్,తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదరింపు

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. కోర్టులో బాంబు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ రోజు ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్‌ను పంపారు. నేడు రెండు గంటల సమయంలో కోర్టును పేల్చివేస్తామంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. దాంతో కోర్టులో ఉన్న వారిని పోలీసులు బయటకు పంపిస్తున్నారు. కోర్టు హాల్స్ మొత్తం కాళీ చేపిస్తున్నారు. బాంబు బెదిరింపుతో ఒక్కసారిగా అలర్ట్ అయిన పోలీసులు. వెంటనే బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీం రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. కోర్టు ఆవరణలో అణువణువూ గాలిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించినట్లు అధికారిక సమాచారం లేదు.

## భర్త ఓడిన చోట భార్య గెలుపు

సిద్దిపేట,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ఓడిన చోటే గెలవాలన్న సామెతను ఓ మహిళ రుజువు చేసింది. గత ఎన్నికల్లో భర్త ఓడిపోతే ఈ ఎన్నికల్లో పోటీ చేసి భార్య గెలిచింది. గత ఎన్నికల్లో సిద్దిపేట మండలంలోని చల్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా రమేష్ పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమి పాలయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో అతని భార్య రోజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2019లో చల్లాపూర్ సర్పంచ్ స్థానాన్ని బీసీ జనరల్‌కు కేటాయించారు. అప్పట్లో రమేష్ పోటీ చేసి ఒక్క ఓటుతో ఓటమి చెందారు. ప్రస్తుతం ఈ జీపీని బీసీ మహిళకు కేటాయించారు. దీంతో రమేష్ తన భార్య రోజాను కాంగ్రెస్ మద్దతుతో బరిలో దింపారు. ఆమె సమీప ప్రత్యర్థిపై 558 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. గ్రామస్తులు రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. దోమ మండలంలోని పెద్దతండాచిన్నతండా పంచాయతీలో బుధ వారం నిర్వహించిన సర్పంచ్ ఓట్ల కౌంటింగ్ నువ్వా..నేనా.. అన్నట్లుగా సాగింది. ఇక్కడ కాంగ్రెస్ బలపర్చిన నేనావత్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మద్దతుతో ఆంగోత్ గోపాల్ బరిలో ఉన్నారు. వీరి మధ్య సాగిన ఉత్కంఠ పోరులో ప్రత్యర్థి లక్ష్మణ్‌పై మూడు ఓట్ల స్వల్ప తేడాతో గోపాల్ విజయం సాధించారు.

## ఒక్క ఓటుతో గెలిచిన కార్మికుడు

జగిత్యాల,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బుగ్గారం మండలం సిరికొండలో ముగ్గురు అభ్యర్థులు బరిలో నిలవగా.. ఖతార్ నుంచి ఏడాదిన్నర క్రితం స్వగ్రామానికి వచ్చిన పంచిత ధర్మరాజు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఆయన ఒక్క రూపాయి కూడా పంచకుండానే గెలవడం, అదీ తన సమీప ప్రత్యర్థిపై ఒకే ఒక్క ఓటుతో నెగ్గడం మరింత ఆసక్తిని రేపింది. తాను రెండేళ్ల ప్రాయంలోనే తండ్రిని కోల్పోయానని,. మా అమ్మ మల్లమ్మ కష్టపడి నన్ను ఇంటర్ వరకు చదివించిందన్నారు. నాకు భార్య, ఇద్దరు కొడుకులు. ఉపాధి కోసం 15 ఏళ్ల పాటు ఖతార్‌లో ఉన్నాను. గ్రామంలో సర్పంచ్‌గా పోటీ చేద్దామని 18 నెలల

# అధికారంలో ఉన్నప్పుడు ఐడిపిఎల్ భూ కబ్జా గుర్తుకు రాలేదా: ఎమ్మెల్యే కృష్ణారావు?

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**2021 లోనే కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది**





**బాలానగర్, డిసెంబర్ 18 (ప్రభాత సూర్య) :** అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐడిపిఎల్ భూ కబ్జా బాగోతాలపై విచారణ జరగకుండా చేసింది కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావువే అని ఇప్పుడు అధికారం పోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన బండారం ఎక్కడ బయట పడుతుందోనని ముందుగానే గుమ్మడికాయల దొంగ ఎవరంటే సంకలు గుద్దుకున్నట్లు ఎమ్మెల్యే తానే ఐడిపిఎల్ భూములపై ముందుగా అధికారులకు లేఖ రాశానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐడిపిఎల్ భూ అక్రమాలపై మొదటగా ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన అధికారులను కోరింది తానేనని పేర్కొన్నారు. భూ ఆక్రమణలు జోరుగా సాగుతున్న సమయంలోనే తేదీ 13-09-2021న అప్పటి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు, తేదీ 22-10-2021న మల్కాజిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే ఎమ్మెల్యే భూభాగోతం బయటపడటం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఎమ్మెల్సీ కవితకు మధ్య జరిగిన ఒప్పందాలు ఏమి జరిగాయో ఎమ్మెల్యేనే చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత ఐడిపిఎల్ భూకబ్జా విషయాన్ని అప్పుడు ఎందుకు ఎమ్మెల్యే బయటకు చెప్పలేదని పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా బేరసారాలు బెడిసి కొట్టడంతోనే ఐడిపిఎల్ భూకబ్జా బండారం బయట పడిందని అన్నారు.

## సాయి బాబా ఆలయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ క్యాలెండర్‌ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. శిరిడీ సాయిబాబా బోధనలు సర్వమానవాళికి ఆదర్శమని, శ్రద్ధ సబూరి అనే సాయిబాబా సందేశం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా, సామాజిక ఐక్యత, సేవాభావాన్ని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రాంత ప్రజల శ్రేయస్సు,శాంతి, సుఖసంతోషాలతో నిండిన జీవితం కోసం సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ బొంత వెంకట నరసింహ మూర్తి,కార్యదర్శి భిక్షాల రావు, కోశాధికారి ఫణి కిషన్,ఆలయ కమిటీ సభ్యులు రమణి, విశాలాక్షి, సదానంద్, బండ రామ రెడ్డి, అశోక్ రాజు, మహేష్, ముక్తేశ్వర రావు, సుబ్రమణ్యం, ఫణీంద్ర, అశోక్, సత్య నారాయణ, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, ఈశ్వరయ్య,అరుణ్, తిరుపతి, రాజు, శ్రీను, గోవింద్,ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తునకు మరో సిట్

**నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ నాయకత్వం**


హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ కేసులో సిట్ విచారణ చేస్తుండగా, హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో సీనియర్ ఐపీఎస్ అధికారులతో మరో సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిట్‌లో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, సిద్దిపేట కమిషనర్ ఎస్.ఎం.విజయ్ కుమార్, మాదాపూర్ డీసీపీ రితురాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ్‌రెడ్డి, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ రవీందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ అదనపు డీసీపీ కేఎస్ రావు, జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, టీజీ న్యాబ్ డీఎస్పీ శ్రీధర్, హైదరాబాద్ మెట్రోలో పనిచేస్తున్న నాగేందర్ సభ్యులుగా ఉన్నారు. వీరు ఏంచేస్తారన్నది విధి విధానాలు రాలవాల్సి ఉంది.

## హీరా గ్రూప్‌నకు భారీ జరిమానా

**5కోట్ల జరిమానా విధించిన హైకోర్టు**

హైదరాబాద్,డిసెంబర్18(ఆర్ఎన్ఎ): నౌహీరా షేక్‌కు చెందిన హీరా గ్రూప్‌నకు హైకోర్టు భారీ జరిమానా విధించింది. రూ.5 కోట్ల జరిమానా విధించిన న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక... ఆ మొత్తాన్ని 8 వారాల్లో పీఎం సహాయ నిధికి జమ చేయాలని హీరా గ్రూప్‌ను ఆదేశించారు. కోర్టును తప్పుదోవ పట్టించేలా పిటిషన్ దాఖలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి.. భారీ జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పేదల నుంచి పెట్టుబడి పేరుతో డబ్బులు వసూలు చేసి తిరిగి చెల్లించలేదని హీరా గ్రూప్‌తో పాటు.. నౌహీరా షేక్ పైనా ఈడీ అధికారులు పీఎంఎల్ఏ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు హీరా గ్రూప్‌నకు చెందిన 59 ఆస్తులను అటాచ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ ఆస్తులను వేలం వేసేందుకు ఈడీ అధికారులు వెబ్ సైట్‌లో వివరాలు ఉంచారు. ఈనెల 26న వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈడీ అధికారులు సరిగా వేలం నిర్వహించడం లేదని, ఆస్తుల విలువ తక్కువగా చూపించారని నౌహీరా షేక్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వేలాన్ని రద్దు చేయాలని కోరారు. అప్పటి వరకు వేలం వేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం



**హైదరాబాద్:** నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం మరోమారు స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు.

## వికారాబాద్లో కాంగ్రెస్ పార్టీ నేతల ర్యాలీ

• అక్రమ కేసులతో బీజేపీ భయపెట్టే ప్రయత్నం: • కాంగ్రెస్ నేతల ఆరోపణ

వికారాబాద్: వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ పార్టీని భయపెట్టే ప్రయత్నం చేస్తోందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదని వారు స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులపై అక్రమ కేసులు నమోదు చేయడం ద్వారా ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, దీనికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే, అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడతామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఎల్లమ్మ బండలో ఎమ్మెల్యే మాధవరం పర్యటన

**రంగారెడ్డి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండాలో 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కూల్చిన ఇండ్లను కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు సందర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మబండ అనేది ప్రభుత్వ భూమి అని ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూడా తెలుసని ఎన్నోసార్లు కూడా ప్రస్తావించారని అన్నారు. కానీ ఓ ఎమ్మెల్యే అయి ఉండి ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి దగ్గరుండి ఇండ్లను కూల్చివేయడం ఏమిటి అని ప్రశ్నించారు. 100 ఫీట్ల రోడ్డుకు తాము వ్యతిరేకం కాదని దానిని ప్రజాభిప్రాయ మద్దతుతో వారికి నష్టపరిహారం అందజేసి పనులు ప్రారంభించాలని అన్నారు. రోడ్డు మధ్యలో సెంటర్ పాయింట్ ని తీసుకొని ఈ పనులు చేయాలని ఇష్టం వచ్చినట్లు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఇలాంటి దుశ్చర్యలో వెనక్కి తగ్గకపోతే టిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని అదేవిధంగా పేదల జోలికి వస్తే తాము సహించబోయేది లేదని హెచ్చరించారు. నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటామని వారి బాగోగుల కోసం తాము పాటు పడతామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం

రంగారెడ్డి: లింగంపల్లి రైల్వే స్టేషన్ పక్కన ఉన్న 52 అంతస్తుల భారీ భవనం కన్స్ట్రక్షన్ సైట్ లో అగ్ని ప్రమాదం జరిగింది. .భారీ భవనం పక్కన కన్స్ట్రక్షన్ వర్కర్స్ కోసం ఏర్పాటు చేసిన షెడ్ లలో పేలిన సిలిండర్ ఒక్కసారిగా పెలింది. కన్స్ట్రక్షన్ సైట్ కూలీలు నివసిస్తున్న సైట్లో అకస్మాత్తుగా ఘటన జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న మూడు ఫైర్ ఇంజన్ లు, సిబ్బంది మంటలు అరిపివేసారు.ఆ సమయంలో కూలీలందరూ పనులకు వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనలో మూడు సిలిండర్లు పేలినట్లు సమాచారం.

## తూముకుంట పేరు మార్చవద్దు



**తూముకుంట:** మేడ్చల్ జిల్లాలోని తూముకుంట జిహెచ్ఎంసి కార్యాలయానికి నూతన నామకరణాన్ని గ్రామస్తులంతా వ్యతిరేకిస్తూ ఏదైతే పాత పేరుతో జిహెచ్ఎంసి కార్యాలయం తమ కార్యకలాపాలను కొనసాగించాలని గ్రామస్తులంతా డిప్యూటీ కమిషనర్ జ్యోతి కీ వినతి పత్రం అందజేశారు. పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరు ఈ గ్రామానికి ఇదే నామకరణంతో తమ సేవలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శ్రీశైలం యాదవ్, దినేష్, ప్రశాంత్ సాయి గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దు

బీజేపీ: రాజేంద్రనగర్ ప్రభుత్వం చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దంటూ బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. బీజేవైఎం రాష్ట్రనాయకుడు బైతి శ్రీధర్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షుడు నంద కిషోర్ మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతాన్ని విడదీసి పాలిస్తున్నారన్నారు. చార్మినార్ ప్రాంతంలో 15 వేల మంది ఓటర్లకే ఒక కార్పొరేటర్ ను నిర్ణయిస్తే, ఇక్కడ మాత్రం 30000 పైనే కార్పొరేటర్కు జనాభా ప్రతిపాదించిన పాటించడం ఏ వరకు సమంజసమని అంటున్నారు . శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరుకే కానీ దానివల్ల శంషాబాద్ కు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీకి ఎయిర్ పోర్ట్ నుంచి ఒక రూపాయి టాక్స్ కూడా రాదు. శంషాబాద్ ను ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతం. శంషాబాద్ ను ప్రత్యేక జోనుగా ఏర్పాటు చేయాలని అన్నారు.

## కొనసాగుతున్న సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా

**నాచారం:** సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా 11వ రోజుకు చేరింది. హైదరాబాద్ నాచారంలో సాయి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మిక మహిళలు తమకు 16 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత 11 రోజులుగా రోడ్డుపైన ధర్నా చేస్తున్నారు. 15 సంవత్సరాలుగా కంపెనీ కోసం నిరంతరం పనిచేస్తున్న మాకు జీతాలు పెంచకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని ఇబ్బందులను భరించలేక రోడ్డుపైన ధర్నా చేస్తున్నామని మహిళా కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సాహి కంపెనీ యాజమాన్యం మహిళా కార్మికులకు వేతనాలు పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ధర్నాలో భాగంగా మహిళ కార్మికురాలు ఎండ తీవ్రం కావడంతో మహిళ కళ్ళు తిరిగి పడిపోవడంతో 108 లో ఆసుపత్రికి తరలించారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలపై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

బేతంచర్ల: ముక్కోటి ఏకాదశి ఉత్సవాలపై డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో మద్దిలేటి స్వామి ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులలో ఉన్న మద్దిలేటి స్వామి దేవస్థానం నందు గురువారం నాడు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని సూచించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు

### ఎమ్మెల్యే సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి: నేషనల్ హెరాల్డ్ కేసు.. కేవలం రాజకీయ కక్ష సాధింపు తప్ప మరొకటి కాదని.., సీబీఐ, ఈడి లను ఉపయోగించి కాంగ్రెస్ నాయకులను, ముఖ్యంగా గాంధీ కుటుంబాన్ని వేధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి మంజూరునగర్ లోని బీజేపీ కార్యాలయం ముందు డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు సింగరేణి ఏరియా ఆసుపత్రి సెంటర్ నుండి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. కొంతసేపు బీజేపీ ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఫిర్యాదును కోర్టు కొట్టేసిందని, కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, ట్రాన్సాక్షన్లు లేవని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని, బీజేపీ ప్రభుత్వమే ఈడీ, సీబీఐ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుతోందని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ప్రాపర్టీ ట్రాన్స్ఫర్ గానీ, అక్రమ ఆస్తుల గానీ లేవని, కోర్టు ఈడీకి చివాట్లు పెట్టి ఇలాంటి కేసులు పెట్టొద్దని హెచ్చరించిందన్నారు. స్వతంత్ర సంస్థలను పార్టీ ప్రయోజనాల కోసం వాడొద్దని స్పష్టమైన సందేశం ఇచ్చిందని, కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులతో ప్రజల్లో అపనమ్మకం సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈడీ చర్యల వెనుక బీజేపీ రాజకీయ దురాలోచన బయటపడిందని, ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభం అయిందని, ఇప్పుడు పథకం పేరు మార్చి విక్సిత్ భారత్ %-% జీ రామ్ జీగా నామకరణం చేశారన్నారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆలోచనకు నిదర్శనమని, పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పేదలు, దళితులు, మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోని వైఖరి కేంద్రానిదని మండిపడ్డారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన పథకాల మూలసూత్రాలను బీజేపీ చెరిపేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపణలు గుప్పించారు.

## డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్

### పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్



సిద్దిపేట:డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ అన్నారు. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ను లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్ లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు

## గాలిపల్లి లో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



రాజన్న సిరిసిల్ల: అయ్యప్ప స్వామి నామస్మర ణతో సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా , కన్నుల పండుగగా అయ్యప్ప నామస్మరణతో పడిపూజ మార్మోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" రాజు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి,నేతృత్వంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పడిపూజ కోసం గాలిపల్లి "సామ అంతవ్వ – నర్సింహ్మారెడ్డి " ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరిం చారు గాలిపల్లి పురవీధుల్లో , వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిం చారు వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్పస్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పడిపూజ మహోత్సవ వేడుకలను తిలకించ డానికి అశేష సంఖ్య లో భక్తులు తరలివచ్చారు పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కోసం బిక్షప్రసద ఏర్పాటు చేశారు గురు స్వామిలు మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి" ఆశీస్సుల తో గాలిపల్లి గ్రామ ప్రజలు హిందూ ధర్మా పరిరక్షణ కోసం పాటుపడే భక్తులు దొరకడం మన అదృష్టం. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ అయ్యప్ప స్వామి భక్తులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు అయ్యప్ప స్వామి పడిపూజ ప్రియ భక్తబంధువులారాఈరోజు పవిత్రమైన అయ్యప్ప స్వామి పడిపూజ సందర్బంగా పడిపూజ ను తిలకించిన భక్త మహాశయులకు ధన్యవాదాలు తెలిపారు.మన భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారం సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడిచిపో తోంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోందన్నారు. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం అన్నారు.

# బిజెపి పార్టీ ఆఫీసును ముట్టడిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...




వనపర్తి: నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుమీద అక్రమంగా సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద పెట్టిన కేసులు ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన సందర్భంగా.ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపుమేరకు ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న బిజెపి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం వనపర్తి జిల్లా ముగ్గురు అగ్ర నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానులు వేలాదిక తరలివచ్చి ర్యాలీ లాగా కొత్తకోట రోడ్డు లో ఉన్న బిజెపి ఆఫీస్ దగ్గరికి తరలి రావడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఏర్పాటైన పత్రిక నేషనల్ ఫెరాల్డ్ పత్రిక అని స్వాతంత్రం తర్వాత ఇప్పుడు ఆ పత్రిక పేరు యంగ్ ఇండియా పెట్టారు ఏ లాంటి అవకతవకలు జరగకున్న గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తారని బిజెపి ని మూడుసార్లు గెలిపిస్తే అమిత్ షా ఇతర బిజెపి నాయకులు మాత్రం మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ రాహుల్ గాంధీ ని టార్గెట్ చేస్తూ కుట్రలు చేస్తున్నారు దేశంలో వందేమాతరం గీతాన్ని తొలగించాలని చూస్తున్నారు మహాత్మా గాంధీ ఉన్న నోట్లను రద్దు చేయాలని చూస్తున్నారు ఇలాంటి కుట్రలు ఇప్పుడు దేశానికి అవసరమా 11 సంవత్సరాల అయ్యింది బిజెపి అధికారం చేపట్టి ముందు వాళ్ళు ఇచ్చిన హామీలను అమలు చేస్తే బాగుంటుందని బిజెపి నాయకులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు చిన్నారెడ్డిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బలిదానాలు జరుగుతుంటే తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని వారి కుటుంబాన్ని ,ప్రతిష్టపాలు చేస్తే తెలంగాణ ప్రజలు ఎవరు సహించరు అని అన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక అదే విధంగా ఇప్పుడున్న యంగ్ ఇండియా పత్రిక అనేది నెహ్రూ సొంత ఆస్తి నుండి వారి సొంత నిధులులి సమకూర్చుకుని పెట్టిన పత్రిక అని ఎంతో సుసంపన్నమైన నెహ్రూ కుటుంబం ఈరోజు రాహుల్ గాంధీ సోనియా గాంధీ గాని సొంతంగా ఇల్లు కూడా లేదు అని అదేవిధంగా దేశం కోసం ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారుఅని అదేవిధంగా రాజీవ్ గాంధీ ని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని అంత బాధలో కూడా దేశాన్ని బాగు చేయాలననే ఉద్దేశంతోనే సోనియా గాంధీ రాజకీయాలకు వచ్చారని అదేవిధంగా ప్రధానమంత్రిగా అవకాశాలు నా రాహుల్ గాంధీ దేశభాగ కోసం ఆర్థిక ని పునుడు మన్మోహన్ సింగ్ ని ప్రధానీ చేశారని చేశారు.

# పంచాయితీ విన్నర్ కాంగ్రెస్


తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజేతగా నిలిచింది. 12వేలకుపైగా పంచాయతీల్లో సర్పంచ్ పదవులు, వార్డు సభ్యుల పదవుల కోసం ఎన్నికలు జరిగాయి. అనేక సవాళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ భారీ విజయాలు సాధించింది. 55 శాతం వరకూ పంచాయతీల్లో అంటే దాదాపుగా 7వేలకుపైగా పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు విజయం సాధించారు. మరో ఆరేడు వందల పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ గెలిచారు. వారంతా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ..కాంగ్రెస్ సాధించిన పంచాయతీల్లో సగం సాధించింది. బీజేపీ మరీ తీసికట్టుగా ఏమీ లేదు. పర్వాలేదనుకునే స్థాయిలోనే పంచాయతీలను సాధించింది. అంతిమంగా కాంగ్రెస్ పార్టీ విన్నర్ గా నిలిచింది.జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో వచ్చిన విజయంతో ధైర్యం తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించేసింది. బీసీ రిజర్వేషన్ల అంశం పెద్దగా ఎన్నికల్లో టాపిక్ కాకుండా ఎన్నికలు జరిపించేసింది. నిజానికి స్థానిక ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే నిర్వహిస్తామని గతంలో వాగ్దానాలు చేశారు. అలాంటి అవకాశం లేదని తేలడంతో కోర్టుకు ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. భారీగా అధికార వ్యతిరేకత ఉందని జరిగిన ప్రచారం మాత్రమే కాదు.. యూరియా సమస్య సహా చాలా అంశాలు కాంగ్రెస్ కు ఇబ్బందికరంగా మారాయి. పొరపాటున గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎక్కువ పంచాయతీలు సాధిస్తే అది భవిష్యత్ లో చాలా ఇబ్బందికరం అయ్యేది . కానీ కాంగ్రెస్ ఆ గండాన్ని గట్టెక్కింది.భారత రాష్ట్ర సమితి క్యాడర్ చేతులు ఎత్తేయకపోవడం ఆ పార్టీ పెద్దల్ని సంతృప్తి పరిచిందని అనుకోవాలి. అధికారంలో లేకపోతే పనులు చేయించుకోలేమన్న కారణం చెప్పి బలమైన గ్రామ స్థాయి నేతలంతా పార్టీ మారిపోయి ఉంటే బీఆర్ఎస్ పార్టీ పరువు పోయేది. కానీ మెజార్టీ నేతలు పార్టీ మారలేదు. గ్రామాల్లో రెండు వర్గాలు బలంగా ఉండటం దీనికి కారణం. ఇలాంటి పరిస్థితితో బీఆర్ఎస్ మద్దతుదారులు గట్టిగా పోరాడారు. బలమైన నేతలు ఉన్న చోట.. బీఆర్ఎస్ నేతలు తమ సర్పంచ్ అభ్యర్థులకు ఆర్థికంగా కూడా సాయం అందించారు. ఇది కలసి వచ్చింది. ఎలా చూసినా.. భారత రాష్ట్ర సమితి జావ కారిపోలేదు. గట్టిగానే పోరాడి నిలబడింది. ఇది రాబోయే రోజుల్లో పోరాటానికి సరిపోతుంది.గ్రామ స్థాయిలో ఎప్పుడూ బలంగా లేని బీజేపీ ఈ సారి కొన్ని జిల్లాల్లో మంచి ఫలితాలు చూపించింది. బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి ఉన్న నిర్మల్ జిల్లాలో ఇతర పార్టీల కన్నా ఎక్కువ సీట్లు సాధించింది. అలాగే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి చోట్ల ఏకపక్షంగా కాకపోయినా కొన్ని మంచి ఫలితాలు సాధించారు. ఐదారు వందల పంచాయతీల్లో బీజేపీ మద్దతుదారులు అయిన సర్పంచ్‌ల విజయం సాధించారంటే చిన్న విషయం కాదు. కానీ బీజేపీ ఇచ్చుకున్న హైప్‌కు.. ఆ తర్వాత వచ్చిన ఫలితాలకు మాత్రం పొంతన లేదు.మొత్తంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలోనూ విజేతగా నిలిచింది. రెండేళ్ల పాలన తర్వాత జరిగిన ఈ ఎన్నికలు ఆ పార్టీ నాయకత్వానికి మోరల్ సపోర్టుగా ఉంటాయి. రేవంత్ రెడ్డి స్థానానికి మరింత బలం చేకూర్చాయి.



విజయం వెనుక వ్యూహం- సీఎం ఇమేజ్, సమన్వయం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘన విజయానికి కేవలం ప్రభుత్వ పాలన మాత్రమే కారణం కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత ఇమేజ్ కూడా దోహదపడిందని గాంధీ భవన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సీఎం నాయకత్వానికి తోడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య ఉన్న పటిష్టమైన సమన్వయమే ఈ మంచి ఫలితాలను సాధించి పెట్టిందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి పరిపాలన విధానానికి పల్లె ప్రాంతాల ప్రజలు పట్టం కట్టిన విషయం ఈ ఫలితాల ద్వారా స్పష్టమవుతోందని నాయకులు అభిప్రాయపడు తున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల్లో అధికారాన్ని కెలుచుకోవడానికి ప్రధానంగా సంక్షేమ పథకాలే బాసటగా నిలిచాయని అభిప్రాయం బలంగా పార్టీలో వ్యక్తమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, పేద ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే పథకాలను అమలు చేయడం ప్రజలను కాంగ్రెస్ వైపు మొగ్గు చూపించింది. ముఖ్యంగా పేదలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రతిష్టాత్మక పథకాలు, వీటితోపాటు రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, సన్న ధాన్యానికి ఐదు వందల రూపాయల బోనస్ వంటి వ్యవసాయ అనుకూల విధానాలు అలాగే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా ఓటర్లను ప్రభావితం చేశాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ పథకాల ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరిగి, పంచాయతీల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయని అంటున్నారు.ఒకట్రెండు జిల్లాల్లో మినహా రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆధిక్యం సాధించడం ద్వారా కాంగ్రెస్ తన పట్టును బలంగా రుజువు చేసుకుంది. ఈ విజయం పల్లె ప్రాంతాల్లో కాంగ్రెస్ గట్టిగా పాగా వేయగలిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీపై విమర్శలు చేసింది. ఆ రెండు పార్టీలు కలిసినప్పటికీ 30 శాతం సీట్లు దక్కలేదని ఇది ప్రతిపక్షాలపై ప్రజలకు విశ్వాసం లేదని చెప్పడానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విశ్లేషిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులపై కాంగ్రెస్ తన విశ్లేషణ వినిపిస్తోంది. స్వతంత్రంగా గెలిచిన వారిలో 90 శాతం మంది కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని అంటోంది. రెండు వేలకుపైగా గ్రామాల్లో రెబెల్స్ పోటీ చేశారని,గ్రామీణ ప్రాంతాల్లో వారికి ఉన్న ప్రజాదరణకు ఇదే నిదర్శనమని అంటున్నారు. ప్రస్తుతం గెలిచిన ఈ స్వతంత్రుల్లో ఎక్కువ మంది కాంగ్రెస్ గూటికి వస్తారని చెబుతోంది. వారి రాకతో 75 శాతానికిపైగా పంచాయతీలు తమ పార్టీవే అవుతాయని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు చేస్తున్న కృషి, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా మంత్రివర్గం పని చేస్తుండటం కూడా ఈ విజయానికి కారణాలని టీపీసీసీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## స్పీకర్ సరే... ప్రజాకోర్టు ఉందిగా...







పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఒత్తిడితో స్పీకర్ ప్రసాద్ కుమార్ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం పడింది. సుప్రీం నిర్ణయించిన గడువు డిసెంబర్ 18 ముంచుకొచ్చిన తరుణంలో ఐదుగురిపై పిటిషన్లు తిరస్కరించారు. మిగిలిన ఐదుగురిలో నలుగురివి కూడా తిరస్కరిస్తారు. ఒక్క దానం నాగేందర్ విషయాన్ని మాత్రం పెండింగ్ పెడతారు. ఆయన పార్టీ మారలేదని చెప్పి తప్పించుకునే అవకాశం లేదు. ఆయన సంగతి పక్కన పెడితే మిగతా 9 మంది ఎమ్మెల్యేలు సేఫ్ అయినట్లేనా అంటే.. చెప్పడం కష్టమే. దానికి కారణం కోల్ కతా హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు.నవంబర్‌లో కోల్ కతా హైకోర్టు బీజేపీ టికెట్‌పై ఎమ్మెల్యేగా గెలిచి తృణమూల్‌లో చేరిన ముకుల్ రాయ్ పై అనర్హతా వేటు వేసింది. మొదట స్పీకర్ వద్ద బీజేపీ అనర్హతా పిటిషన్ వేసింది. రెండేళ్ల పాటు విచారణ చేసిన స్పీకర్ .. పిటిషన్ ను తోసి పుచ్చారు. దీనిపై బీజేపీ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ జరిపిన హైకోర్టు స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని కూడా రద్దు చేసి.. ముకుల్ రాయ్ పై అనర్హతా వేటు వేసింది. సభా వ్యవహారాల్లో స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు కొట్టి వేయడానికి అవకాశం ఉందా లేదా అన్నదానిపై రాజ్యాంగపరమైన చర్చలు ఉన్నాయి. కానీ ఇక్కడ తీర్పు వచ్చేసింది. ఇంకా సుప్రీంకోర్టులో సవాల్ చేయలేదు. ముకుల్ రాయ్.. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ గా ఉన్నారు.బెంగాల్‌లో ఒక్క ఎమ్మెల్యే గురించి హైకోర్టు ఇలాంటి తీర్పు వచ్చింది. ఒక్కరైనా పది మంది అయినా కోల్ కతా హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇక్కడ కూడా అన్వయిస్తే మాత్రం పది మందిపై అనర్హతా వేటు వేయాలి . బెంగాల్ లో ముకుల్ రాయ్ లానే.. ఇక్కడ పది మంది బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ లో చేరారు. వారిపై అనర్హతా పిటిషన్లను స్పీకర్ తోసి పుచ్చుతున్నారు. కానీ వారు పార్టీ మారారన్నది మాత్రం బహిరంగసత్యం. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పీఏసీ చైర్మన్ గా ఉన్నారు. ఇది కూడా బెంగాల్ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో సరిపోలింది. అందుకే బీఆర్ఎస్ పార్టీ మరింత ఆత్మవిశ్వాసంతో న్యాయపోరాటం చేయనుంది. ఇది పిరాయింపు ఎమ్మెల్యేలకు మరింత టెన్షన్ పుట్టించే అవకాశం ఉంది.హైకోర్టులో గతంలో కొంత మంది ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఎప్పుడూ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మాత్రం అలాంటి అనర్హతా వేయలేదు. అఫిడవిట్‌లో తప్పులు ఉన్నాయనో.. మరో కారణంతోనో అనర్హతా వేటు వేశారు. ఏపీలో ఓ ఎమ్మెల్యేపై అనర్హతా వేటు వేసి.. రెండో స్థానంలో ఉన్న అభ్యర్థితో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించారు. ఎక్కడైనా ఉపఎన్నిక పెడతారు కానీ ఇలా రెండో స్థానంలో ఉన్న వారితో ప్రమాణం చేయించడం అరుదు. అదే సమయంలో అనర్హతా చట్టం ప్రకారం స్పీకర్ నిర్ణయమే ఫైనల్. ఆయన చెప్పేదే తీర్పు. కోర్టులు ఈ చట్టాల్లో జోక్యం చేసుకుని తీర్పులు ఇవ్వలేదు. అందుకే ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎంత టెన్షన్ పడినా చివరి విజయం తమదే అవుతుందని గట్టి నమ్మకంతో ఉంటున్నారు. కానీ వారికి వచ్చే రెండు, మూడేళ్లూ టెన్షన్ తప్పదని అనుకోవచ్చు.

## ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..

**ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు.**

జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన



ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**మామిడి, నేరేడు..**

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

**ఉసిరి, మారేడు..**

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

**పనస, వాక్కాయలు..**

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

## ఢిల్లీలో ఇక ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన అక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్ కంపెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మ కాలను ప్రారంభించబోతుంది. సుమారు 13 సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో "అక్స్ లే" తన అమ్మకాలను చేస్తుంది. ఇక తాజాగా ఢిల్లీలో కూడా ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారు అయ్యే "అక్స్ లే" వాటర్ బాటిల్స్ ను విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు, ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ ల మధ్య మంగళవారం ఢిల్లీలో జరిగింది. దీనితో తెలంగాణలో అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్థ అక్స్ లే వాటర్ ఇక నుంచి ఢిల్లీ నగర వీధుల్లో కూడా ప్రజలు అందుబాటులో ఉండనుందని అక్స్ లే కంపెనీ ఎం.డి ఎన్.వి రావు తెలిపారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి రావు ఢిల్లీకి వెళ్లి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు.





## అమెరికా బాటలోనే మెక్సికో..

### భారత్‌పై 50 శాతానికి సుంకాలు పెంపు

భారత్‌పై అమెరికా భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ట్రంప్ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇక ఇప్పుడు తాజాగా అమెరికా బాటలోనే మరో దేశం కూడా ఇండియాకి షాకిచ్చింది. భారత్ సహా పలు దక్షిణాసియా దేశాలపై సుంకాలు విధించేందుకు మెక్సికో సిద్ధమైంది. భారత్, చైనా, దక్షిణ కొరియా వంటి పలు దక్షిణాసియా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై భారీగా సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికన్ సెనెట్ బుధవారం ఆమోదం తెలిపింది. కనీసం 5 శాతం నుంచి 50 శాతం వరకు దిగుమతి సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికో సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 76 మంది అనుకూలంగా, 5 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. కొత్త సుంకాలు వచ్చే ఏడాది నుంచే అమల్లోకి రానున్నాయి. దుస్తులు, లోహాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఉక్కు సహా అనేక ఉత్పత్తులపై వీటి ప్రభావం పడనుంది. ఈ నిర్ణయంతో దక్షిణాసియా దేశాలపై మోక్సికో వాణిజ్య యుద్ధం ప్రకటించినట్లైంది. ఈ సుంకాలు దేశీయ తయారీని పెంచేందుకు, ముఖ్యంగా చైనాతో పెరుగుతున్న వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించినవిగా క్లాడియా ప్రభుత్వం చెబుతోంది.

అమెజాన్ 3 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్..వచ్చే ఐదేండ్లకాలంలో భారత్‌లో 35 బిలియన్ డాలర్లు లేదా రూ.3.14 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది.

## అమెజాన్ 3 లక్షల కోట్ల పెట్టుబడులు




న్యూఢిల్లీ: ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్.. వచ్చే ఐదేండ్లకాలంలో భారత్‌లో 35 బిలియన్ డాలర్లు లేదా రూ.3.14 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది. ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతుల్లో వృద్ధి, ఉద్యోగాలను సృష్టించడానికి భారీ స్థాయిలో నిధులను ఖర్చు చేయబోతున్నట్టు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ తెలిపారు. అలాగే భారత్ నుంచి ఎగుమతులు 80 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. 20 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి మరోవైపు, 2030 వరకు పది లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా, సీజనల్ ఉద్యోగులను నియమించుకోనున్నట్టు ఆయన ప్రకటించారు. 2010 నుంచి ఇప్పటి వరకు భారత్‌లో సంస్థ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో వచ్చే ఐదేండ్లలో మరో 35 బిలియన్ డాలర్ల మేర నిధులను ఖర్చు చేయబోతున్నట్టు ఆయన చెప్పారు. ఇప్పటికే అమెరికాకు చెందిన టెక్నాలజీ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్ 17.5 బిలియన్ డాలర్లు, గూగుల్ 15 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ఇదివరకే ప్రకటించారు.

## మిడ్‌నైట్ కార్నివాల్ పేరుతో రూ.4 లక్షల వరకు డిస్కౌంట్



వాహన కొనుగోలుదారుల కోసం ఎంజీ మోటార్ ఇండియా ప్రత్యేక ఆఫర్లను తీసుకొచ్చినట్లు చెప్పింది. 'మిడ్‌నైట్ కార్నివాల్' పేరుతో డిసెంబర్ 5 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న పరిమితకాల ప్రమోషన్‌లో దేశవ్యాప్తంగా ఎంజీ షోరూమ్‌లు అర్ధరాత్రి వరకు తెరిచి ఉంటాయని చెప్పింది. వినియోగదారులు సౌకర్యవంతమైన సమయాల్లో తమకు నచ్చిన ఎంజీ వాహనాలను టెస్ట్ డ్రైవ్ చేసి కొనుగోలు చేయవచ్చని చెప్పింది. ఈ మూడు రోజుల ఈవెంట్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు ఇంటర్నల్ కంబర్షన్ ఇంజిన్ మోడల్స్‌పై భారీ తగ్గింపులు, ప్రత్యేక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పింది. కొనుగోలుదారుల కోసం రూ.11 కోట్ల విలువైన బహుమతుల పూల్ సిద్ధంగా ఉందని పేర్కొంది. ఇందులో అర్హత కలిగిన ఇద్దరు కొనుగోలుదారులు లండన్‌కు ఉచిత ట్రిప్ గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.

# నవంబర్‌లో ఎక్కువమంది కొన్న టాప్-10 కార్లు

భారతదేశంలో ఆటోమొబైల్ రంగం రోజురోజుకి విస్తరిస్తూనే ఉంది. కొత్త కంపెనీలు వస్తున్నాయ్. కొత్త ఉత్పత్తులు లాంచ్ అవుతున్నాయి. కొనుగోలుదారులు ఎప్పటికప్పుడు లేటెస్ట్ మోడల్స్ కొనుగోలు చేయడానికి అమితమైన ఆసక్తి చూపుతున్నారు. దీనివల్ల ప్రతి నెలా కార్ల అమ్మకాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ కథనంలో గత నెలలో ఎక్కువమంది కొన్న టాప్ 10 కార్ల గురించి తెలుసుకుందాం.

టాటా నెక్సాన్: 22,434 యూనిట్లు

- మారుతి సుజుకి డిజైర్: 21,082 యూనిట్లు
- మారుతి సుజుకి స్విఫ్ట్: 19,733 యూనిట్లు
- టాటా పంచ్: 18,753 యూనిట్లు
- హ్యుందాయ్ క్రెటా: 17,344 యూనిట్లు
- మారుతి సుజుకి ఎర్టిగా: 16,197 యూనిట్లు
- మహీంద్రా స్కార్పియో: 15,616 యూనిట్లు
- మారుతి సుజుకి ఫ్రాంక్స్: 15,058 యూనిట్లు
- మారుతి సుజుకి వ్యాగన్ఆర్: 14,619 యూనిట్లు
- మారుతి సుజుకి బ్రెజా: 13,947 యూనిట్లు

నవంబర్ 2025లో ఎక్కువమంది కొనుగోలు చేసిన కార్ల జాబితాలో.. 22434 యూనిట్ల అమ్మకాలతో టాటా నెక్సాన్ నిలిచింది. తరువాత జాబితాలో డిజైర్, స్విఫ్ట్ నిలిచాయి. వ్యాగన్ఆర్, బ్రెజా కార్లు చివరి వరుసలో నిలిచాయి. ఎక్కువమంది కొన్న టాప్ 10 కార్ల జాబితాలో ఆరు మారుతి సుజుకి కార్లు, రెండు టాటా కార్లు, ఒక హ్యుందాయ్ కారు ఉన్నాయి. నవంబర్ నెలలో అత్యధిక అమ్మకాలు పొందిన టాటా నెక్సాన్.. పెట్రోల్, ఎలక్ట్రిక్, సీఎన్జీ రూపాల్లో అందుబాటులో ఉంది. ఇది మంచి డిజైన్, లేటెస్ట్ ఫీచర్స్ కలిగి.. అత్యుత్తమ పనితీరును అందిస్తుండటం కారణంగా ప్రారంభం నుంచి మార్కెట్లో మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. నెక్సాన్ ప్రారంభ ధర రూ. 7.32 లక్షలు (ఎక్స్ షోరూమ్).










## ఆఫీస్ స్పేస్‌కు పెరుగుతున్న డిమాండ్

### టాటా క్యాపిటల్ నుంచి ఐస్ప్రౌట్‌కు రూ.60 కోట్లు



దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆఫీస్ సొల్యూషన్స్ ప్రొవైడర్లలో ఒకటైన ఐస్ప్రౌట్ టాటా క్యాపిటల్ నుంచి డెట్ ఫండింగ్ ద్వారా రూ.60 కోట్లు సేకరించింది. తాజా మూలధనం ప్రధాన భారతీయ మెట్రోల్లో కంపెనీ వృద్ధి వ్యూహానికి తోడ్పడుతుందని కంపెనీ చెప్పింది. ఇది ఎంటర్ప్రైజ్ గ్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేస్తుందని, వేగంగా విస్తరిస్తున్న మేనేజ్డ్ ఆఫీస్ పోర్ట్ఫోలియోను మెరుగుపరుస్తుందని కంపెనీ పేర్కొంది.మేనేజ్డ్ ఆఫీస్ స్పేస్ ఆపరేషన్ అనేది కార్యాలయాల సాంప్రదాయ లీజు, కో-వర్కింగ్ స్పేస్ లక్షణాలను మిళితం చేసే విధానం. ఒక కంపెనీ తరఫున థర్డ్ పార్టీ ఆపరేటర్ కార్యాలయ నిర్వహణకు బాధ్యత వహిస్తుంది. సాంప్రదాయ లీజు మాదిరిగా ఒప్పందాలు, రోజువారీ నిర్వహణ, యుటిలిటీ బిల్లులు వంటివి ఈ మేనేజ్డ్ ఆఫీస్ స్పేస్ ఆపరేటర్లు చూసుకుంటాయి. అద్దె, యుటిలిటీలు, ఫర్నిచర్, ఐటీ మౌలిక సదుపాయా లు, భద్రత, నిర్వహణతో సహా అన్ని సర్వీసుల కోసం ఒకేసారి ప్యాకేజీ తీసుకుంటాయి.ఈ ఆపరేటర్లు కంపెనీ ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వారి బ్రాండ్‌ను ప్రతిబింబించే ప్రైవేట్ కార్యాలయాన్ని అందిస్తాయి. అద్దె నుంచి మెయింటెనెన్స్ వరకు అన్నీ అందులో కవర్ అవుతాయి. ఇవి సాంప్రదాయ లీజుల కంటే తక్కువ కాలానికి (ఉదాహరణకు 6 నెలల నుంచి 2 సంవత్సరాలు) ఒప్పందాలు చేసుకోవచ్చు.

**భారత్‌లో అభివృద్ధి**

భారతదేశంలో మేనేజ్డ్ ఆఫీస్ స్పేస్ ఆపరేటింగ్ మార్కెట్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య రియల్ ఎస్టేట్ విభాగాలలో ఒకటి. ముఖ్యంగా 2021 నుంచి ఈ రంగం ఎంతో వృద్ధిని కనబరిచింది. కొవిడ్-19 అనంతర పరిణామాలతో కంపెనీలు హైబ్రిడ్ పని విధానాన్ని ఎక్కువగా అవలంబిస్తున్నాయి. దీనికి అనుగుణం గా సంస్థలు తమ ఉద్యోగుల సంఖ్య పెరిగినా లేదా తగ్గినా సులభంగా సర్దుబాటు చేసుకోగలిగేలా ఫ్లెక్సిబుల్ స్పేస్‌ల కోసం చూస్తున్నాయి.

**గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్**

బహుళజాతి సంస్థలకు చెందిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ భారతదేశంలో విస్తరించడం ఈ డిమాండ్‌ను పెంచే ప్రధాన అంశం. బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి దక్షిణ భారతదేశ నగరాలు ఈ వృద్ధికి కీలకంగా ఉన్నాయి. ముఖ్యంగా స్టార్టప్‌లు, మధ్య తరహా సంస్థలు భారీ ప్రారంభ పెట్టుబడులు లేకుండా స్థిరమైన నిర్వహణ ఖర్చులతో కార్యాలయాలను ప్రారంభించడానికి ఈ మోడల్‌ను ఎంచుకుంటున్నాయి.




## బంగారం తియ్యగా.. వెండి చేదుగా.. మారిపోయిన ధరలు

దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తారుమారయ్యాయి. ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం, వెండి ధరలలో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. సోమవారంతో పోలిస్తే మంగళవారం బంగారం ధరలు తగ్గాయి. అయితే మాత్రం ఇందుకు విరుద్ధంగా వెండి ధరలు మాత్రం ఎగిశాయి.

## నయా సెల్టోస్ ఆగయా




హైదరాబాద్: కియా ఇండి యా.. దేశీయ మార్కెట్‌కు నయా సెల్టోస్‌ను పరిచయం చేసింది. వచ్చే నెల చివరి నుంచి అందుబాటులోకి రానున్న ఈ కారుకోసం ముందస్తు బుకింగ్‌ను ఇప్పటికే ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ రిటైల్ అవుట్‌లెట్లలో ముందస్తుగా రూ.25 వేలు చెల్లించి బుకింగ్ చేసుకోవాల్సివుంటుందని, ఇలాంటివారికి జనవరి చివరి నుంచి డెలివరీ చేయనున్నట్టు కంపెనీ ఎండీ, సీఈవో గ్వాంగు లీ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు ధర వచ్చే నెల 2న ప్రకటించనున్నట్టు తెలిపారు. ఈ కారులో ఆటోమేటిక్ స్ట్రీమ్‌లైన్ డోర్ హ్యాండిల్, ఐస్ క్యూబ్ ఎల్ఈడీ ప్రొజెక్షన్ హెడ్‌ల్యాంప్స్, 30 ఇంచుల ఎల్ఈడీ డిస్‌ప్లే, భద్రతా ప్రమాణాలు మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, హిల్-స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ ఫీచర్స్ ఉన్నాయి.

## ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిన ఇండిగో సంక్షోభం.. రూ.1,000 కోట్ల నష్టం

ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా పదోరోజూ వందలాది విమానాలు రద్దయ్యాయి. ఇక ఈ సంక్షోభం ఢిల్లీ ఆర్థిక వ్యవస్థపె తీవ్ర ప్రభావం చూపింది. విమానాల రద్దు కారణంగా ఢిల్లీలో వ్యాపార, పర్యాటక, పారిశ్రామిక రంగాలకు భారీగా నష్టం వాటిల్లింది. దాదాపు రూ.1,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వెల్లడించింది. విమాన రాకపోకల్లో అంతరాయం వల్ల వ్యాపారులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్స్ రాకపోకలకు అంతరాయం కలిగిందని పేర్కొంది. దీని కారణంగా నగరం అంతటా మార్కెట్ కార్యకలాపాలు గణనీయంగా తగ్గినట్లు సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. గత 10 రోజుల్లో ఢిల్లీ మార్కెట్లలో




జనసంచారం దాదాపు 25% తగ్గిందని పేర్కొన్నారు. సాధారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ 1.5 లక్షలకుపైగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని.. అందులో దాదాపు 50 వేల మంది వ్యాపారులు, బిజినెస్ ట్రావెలర్స్ ఉంటారని తెలిపారు. అయితే, ఇండిగో విమానాల రద్దుతో వ్యాపారుల రాకపోకలు తగ్గాయని, ఫలితంగా టోకు మార్కెట్లు, రిటైల్ హబ్‌లకు నష్టాలు సంభవించినట్లు వివరించారు. గత వారం రోజుల్లోనే హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లు వేలాదిగా రద్దైనట్లు చెప్పారు. ముఖ్యంగా ఢిల్లీ ఎగ్జిబిషన్, ఈవెంట్స్ ఎకోసిస్టమ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. గత 10 రోజులుగా ప్రగతి మైదాన్, ఆనంద్ మండపంలో ఆటోమొబైల్స్, చేనేత, వస్త్రాలు, గృహోపకరణాలు వంటి పెద్ద ప్రదర్శనలు జరుగుతున్నాయని, ఇండిగో సంక్షోభంతో వీటిపై తీవ్ర ప్రభావం పడినట్లు వెల్లడించారు.

# సంక్రాంతి తర్వాత సందడే సందడి



విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఓ మైలురాయిగా నిలిచింది. అనీల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఏకంగా రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టి ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచింది. అప్పటివరకు 100 కోట్ల క్లబ్‌ను కూడా టచ్ చేయని వెంకీ, ఒక్కసారిగా ఇంత భారీ విజయం సాధించడంతో ఆయన స్టార్‌డమ్ ఒక్కసారిగా రెట్టింపు అయింది. గత సంక్రాంతి మొత్తం వెంకటేష్ గురించిన చర్చే సాగింది.ఇప్పుడు ఈ సంక్రాంతికి కూడా వెంకీ అభిమానులకు మరో ప్రత్యేక ట్రీట్ సిద్ధమవుతోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తొలుత గెస్ట్ రోల్‌గా అనుకున్న ఈ పాత్రను చిరంజీవి సూచనతో దర్శకుడు అనీల్ రావిపూడి పూర్తి స్థాయి కీలక పాత్రగా మలిచారు. దాదాపు 20 నిమిషాల నిడివితో డిజైన్ చేసిన ఈ పాత్ర సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. చిరంజీవి-వెంకటేష్ కాంబినేషన్‌లో ఒక ప్రత్యేకమైన సాంగ్ కూడా ఉండనుంది. కడుపుబ్బా నవ్వించే కామెడీ ట్రాక్‌తో పాటు మాస్ మసాలా సాంగ్‌లో ఇద్దరూ కలిసి స్టెప్పులు వేయనుండటంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. ఈ విధంగా వరుసగా రెండు సంక్రాంతుల్లో వెంకటేష్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉండగా, వెంకటేష్ కొత్త సినిమా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఇప్పటికే ప్రారంభమైంది. 'ఆదర్శకుటుంబం హౌస్ నెంబర్ 47' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. తొలిసారి వెంకటేష్‌తో త్రివిక్రమ్ పని చేయడం, అలాగే 'మల్లీశ్వరి' వంటి చిత్రానికి రచయితగా ఉన్న త్రివిక్రమ్ హస్తం ఇందులో ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ తీసుకొచ్చాయి. ఈ సినిమా 2026 ద్వితీయార్ధంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు, సూపర్ హిట్ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి పార్ట్ 3కు కూడా రంగం సిద్ధమవుతోంది. మలయాళంలో దర్శకుడు జీతూ జోసెఫ్ ఇప్పటికే 'దృశ్యం 3' షూటింగ్ పూర్తి చేయగా, బాలీవుడ్ వెర్షన్ కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ 'దృశ్యం 3'పై ఆసక్తి పెరుగుతోంది. మలయాళ వెర్షన్ నుంచి జీతూ జోసెఫ్ రిలీవ్ అయిన తర్వాత తెలుగు వెర్షన్‌పై కొత్త అప్‌డేట్ కొత్త ఏడాదిలో వచ్చే అవకాశం ఉందని సమాచారం.ఇప్పటికే 'దృశ్యం' సిరీస్‌లో వచ్చిన రెండు భాగాలు భారీ విజయం సాధించాయి. ముఖ్యంగా సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ జానర్‌కు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. రెండో భాగం కోవిడ్ కారణంగా థియేటర్లకు రాకపోయినా, ఓటీటీలో మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈ క్రమంలో వెంకటేష్ నుంచి రాబోయే సినిమాలు ఆయన కెరీర్‌ను మరింత ఎత్తుకు తీసుకెళ్లనున్నాయనే అంచనాలు బలంగా ఉన్నాయి.

## ఆదిసాయికుమార్ నా పేరు శంబాల సాంగ్ చూశారా..?





టాలీవుడ్ యంగ్ యాక్టర్ ఆదిసాయికుమార్ నటిస్తోన్న తాజా చిత్రం శంబాల డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తోన్న శంబాల చిత్రానికి ఏ యాడ్ ఇన్‌ఫినిటీ ఫేం యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నాడు. శంబాల మిస్టికల్ వరల్డ్ ఎలా ఉండబోతుందో హింట్ ఇస్తూ కట్ చేసిన మేకింగ్ విజువల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఈ సారి హిట్ కొట్టడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఈ మూవీ నుంచి నా పేరు శంబాల సాంగ్ విడుదల చేశారు మేకర్స్. సినిమా థీమ్ ఎలా ఉండబోతుందో హింట్ ఇస్తూ.. శంబాల ప్రపంచాన్ని చూపిస్తున్న ఇంట్రో సాంగ్ సినిమాకు హైలెట్‌గా నిలిచిపోనుందని విజువల్స్ చెబుతున్నాయి. కిట్టు విస్సా ప్రగడ రాసిన ఈ పాటను శ్రీచరణ్ పాకాలకంపోజిషన్‌లో గీతా మాధురి పాడింది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో ఆది సాయికుమార్ మంటల మధ్యలో నుంచి సైకిల్‌పై వస్తూ సినిమా కథపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. మరోవైపు పొలంలో వింత ఆకారంలో ఉన్న దిష్టిబొమ్మ.. మరోవైపు ఆకాశం నుంచి భూమివైపు వస్తున్న నిప్పు కణం చూడొచ్చు. అనుమానాస్పద ప్రపంచం.. అంటూ శంబాల మూవీపై హైప్ పెంచేస్తున్నారు మేకర్స్.




## వైల్డ్ బ్లాక్‌బస్టర్ 'మోగ్లీ'.. తొలి రోజే కోటి వసూళ్లు!

**యాం**కర్ సుమ తనయుడు రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా నటించిన తాజా చిత్రం 'మోగ్లీ' బాక్సాఫీస్ వద్ద బోణీ అదిరింది. యువ దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 13, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమాకు పాజిటివ్ టాక్ లభిస్తోంది. 'మోగ్లీ' తొలి రోజే కలెక్షన్ల పరంగా అదరగొట్టింది. ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజే ఈ చిత్రం రూ. 1.22 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా వెల్లడించింది. ప్రీమియర్ షోలతో కలిపి ఈ మొత్తం కలెక్షన్స్ నమోదు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, "వైల్డ్ బ్లాక్‌బస్టర్" అంటూ చిత్ర యూనిట్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో రోషన్, సాక్షిలతో పాటు బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## ఎన్నాకెన్నాళ్లకు.. ఫైనల్‌గా అయలాన్ తెలుగు రిలీజ్‌పై క్లారిటీ



కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ రకుల్ ప్రీత్ సింగ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం అయలాన్ ఆర్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ తమిళనాడులో పొంగళ్ కానుకగా జనవరి 12న విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. అయలాన్ తెలుగు వెర్షన్ ను కూడా అదే తేదీన (జనవరి 26న) తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల చేయాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల థియేటర్ల నుంచి తొలగించారు. కాగా తమిళ్ వెర్షన్ ఫిబ్రవరి 9 సన్ నెక్ట్స్‌లోకి వచ్చేసింది. అయితే తెలుగు వెర్షన్ ఎప్పుడు వస్తుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అయితే తెలుగులో కూడా మేకర్స్ విడుదలకు ప్లాన్ చేసినప్పటికీ వర్కవుట్ కాలేదు. కానీ మేకర్స్ అప్పటినుంచి థియేటర్ రిలీజ్ అప్‌డేట్ లేదా ఓటీటీ రిలీజ్‌పై కూడా ఎలాంటి వార్త షేర్ చేయలేదు.తీవ్ర నిరాశలో ఉన్న తెలుగు మూవీ లవర్స్ కు ఫైనల్‌గా మేకర్స్ అదిరిపోయే వార్త అందించారు. అయలాన్ డైరెక్టుగా టీవీలో సందడి చేయనుంది. డిసెంబర్ 21న మధ్యాహ్నం 3 గంటలకు ప్రీమియర్ కానుంది. అయితే తెలుగు ఓటీటీ వెర్షన్ రిలీజ్‌కు సంబంధించి మాత్రం ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు మేకర్స్.అయలాన్ 2 కూడా తెరకెక్కించనున్నట్టు కేజేఆర్ స్టూడియోస్, ఫాంటోమ్‌ఎఫ్ ఎక్స్ స్టూడియో ఇప్పటికే సంయుక్తంగా ప్రకటన కూడా చేశాయి. సీక్వెల్ కోసం ప్రత్యేకించి రూ.50 కోట్లు కేవలం వీఎఫ్‌ఎక్స్, సీజీఐ పనుల కోసమే ఖర్చుపెట్టబోతున్నట్టు కూడా ప్రకటించారు మేకర్స్. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## పెళ్లి తర్వాత భర్తతో తొలిసారి దర్శనం ఇచ్చిన సమంత.. ముంబైలో ఏం చేస్తున్నారు



నటి సమంత,దర్శకుడు రాజ్ నిడిమోరు డిసెంబర్ 1న కుటుంబ సభ్యులు, సన్నిహిత మిత్రుల సమక్షంలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ శుభవార్తను సమంత సోషల్ మీడియాలో ఒక స్వీట్ నోట్‌తో స్వయంగా ధృవీకరించారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా జరిగిన ఈ పెళ్లి ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కోయంబత్తూర్‌లోని ఇషా ఫౌండేషన్‌లో లింగ భైరవ సంప్రదాయంలో ఈ వివాహం జరగడం విశేషంగా నిలిచింది.పెళ్లి తర్వాత సమంత -రాజ్ జంట తొలిసారిగా కలిసి బహిరంగంగా కనిపించారు. శనివారం మధ్యాహ్నం ముంబై విమానాశ్రయం నుంచి బయలుదేరుతున్న సమయంలో ఈ నూతన వధూవరులు కెమెరాలకు చిక్కారు. ఇద్దరూ సాధారణ దుస్తుల్లో సింపుల్‌గా కనిపించగా, ఫోటోగ్రాఫర్లు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేయగా వారు చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలిపారు. సమంత అక్కినేని గతంలో నాగ చైతన్యను వివాహం చేసుకుని విడిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నాగ చైతన్య నటి శోభిత ధూళిపాలను పెళ్లాడారు. మరోవైపు రాజ్ నిడిమోరు 2015లో శ్యామలి దేతో వివాహం చేసుకోగా, 2022లో వీరు విడిపోయినట్లు ప్రచారం జరిగింది. సమంత%–%రాజ్ మధ్య సంబంధం గురించి గత ఏడాది ప్రారంభం నుంచే పుకార్లు వినిపించాయి. అప్పటి నుంచి ఈ జంట బహిరంగ కార్యక్రమాల్లో కలిసి కనిపించడం, కలిసి నివసిస్తున్నారన్న వార్తలు రావడం చర్చకు దారితీశాయి. అయినప్పటికీ ఇద్దరూ తమ బంధంపై ఎప్పుడూ అధికారిక ప్రకటన చేయలేదు. సమంత తన సోషల్ మీడియా పోస్టుల్లో అప్పుడప్పుడు రాజ్ పేరును ప్రస్తావిస్తూ అభిమానులను టీజ్ చేసినా, వారి సంబంధాన్ని స్పష్టంగా ధృవీకరించలేదు. ఇక వీరి పరిచయం 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2' సెట్స్‌లో మొదలైందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆ సిరీస్ పూర్తైన తర్వాత కూడా కలిసి పలు ప్రాజెక్ట్స్‌లో పని చేయడం వల్ల స్నేహం కాస్తా ప్రేమగా మారిందని సమాచారం.

## కాపీ కొట్టను: శ్రీ చరణ్ పాకాల



"శంబాల'లో చాలా థీమ్స్ ఉంటాయి. డైరెక్టర్ యుగంధర్‌కి సౌండింగ్ మీద మంచి పరిజ్ఞానం ఉంది. నేను ఎన్నో థ్రిల్లర్ సినిమాలకు పని చేశాను. కానీ 'శంబాల' లాంటి సైంటిఫిక్, మైథలాజికల్ థ్రిల్లర్‌కు పని చేయడం కొత్తగా ఉంది" అని సంగీత దర్శకుడు శ్రీ చరణ్‌పాకాల చెప్పారు. ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన చిత్రం 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సినిమాకి సంగీతం అందించిన శ్రీ చరణ్‌పాకాల మాట్లాడుతూ%–% "నేను చిన్నప్పటి నుంచి మన మైథలాజికల్ స్టోరీస్ వింటూ పెరిగాను. ఆ జానర్‌లో రూపొందిన 'శంబాల'కి మ్యూజిక్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ఈ కథలో భాగంగా వచ్చే నాలుగుపాటలు అద్భుతంగా ఉంటాయి. నేను ప్రతీ సినిమాకు ఒకేలా కష్టపడతాను. ఎంత టైమ్ అయినా తీసుకుంటాను కానీ, కాపీ మాత్రం కొట్టను. ఒకవేళ స్ఫూర్తిగా తీసుకున్నా అందులో నా శైలి ఉండేలా చూసుకుంటాను" అని చెప్పారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.